# నివాస్ న్యూస్
## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 474 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.26.09.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875


## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి

## రాబోయే 2 రోజుల పాటు తెలంగాణకు భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలెర్ట్ గా ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్న ముఖ్యమంత్రి అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను ముందుగానే ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించిన సీఎం వర్షాల సమయంలో విద్యుత్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అంతరాయం లేకుండా కరెంట్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్న రేవంత్ హైదరాబాద్ జి హెచ్ ఎం సిహైడ్రాతో పాటు, ఎన్డిఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలన్న సీఎం రేవంత్

## శ్రీవారి భక్తుల కోసం నూతనంగా నిర్మించిన వేంకటాద్రి నిలయం యాత్రికుల వసతి సముదాయం



**తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

(పీఏసీ–5)తో పాటు శ్రీవారి ప్రసాదమ్స్ ఇన్ గ్రెడియంట్స్– విజన్ బేస్డ్ స్టోరింగ్ మెషిన్(లడ్డూ నాణ్యత యంత్రం) ప్రారంభోత్సవంలో ఉపరాష్ట్రపతి , సీఎం , నారా లోకేష్ , టీటీడీ ఛైర్మన్, బోర్డు సభ్యులతో కలిసి పాల్గొన్నాను. అలాగే ఉపరాష్ట్రపతి , సీఎం గతో కలిసి వేంకటాద్రి నిలయం (పీఏసీ–5)లో భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను, వసతి గృహం బుకింగ్ కౌంటర్‌ను పరిశీలించడం జరిగింది..

## దుర్గామాత సన్నిధిలో వైభవంగా "చండీహోమం"



**విజయవాడ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

పాలకుర్తి మండల కేంద్రంలోని శాంతినగర్ లో క్రాంతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దుర్గామాత అమ్మవారి మండపంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు (గురువారం) అర్చకులు గంగు రఘు శర్మ ఆధ్వర్యంలో ' మహాచండీ హోమం' ను వేద మంత్రోచ్ఛరణల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ చండీ హోమంలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని, నైవేద్యాలు సమర్పించి. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు "ఖాత్యాయని" రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు బండి యాకన్న, బండి కిరణ్, బొద్దున సందీప్, పెనుగొండ సోమేశ్వర్, చిట్యాల మధు, చిట్యాల రాకేష్, పెండ్లి శోభన్ బాబు, తదితరులున్నారు.

## 21 వాటర్ ప్లాంట్లు సీజ్

గుంటూరు : కలుషిత తాగు నీటిని సరఫరా చేస్తున్న 21 మినరల్ వాటర్ ప్లాంట్లను గుంటూరు నగరపాలక సంస్థ సీజ్ చేసింది. నగరంలో కొన్ని ప్రాంతాల్లో కలుషిత నీరు, ఆహారం వల్ల డయేరియా కేసులు నమోదతున్న నేపథ్యంలో నగరంలోని 120 మినరల్ వాటర్ ప్లాంట్లు సరఫరా చేస్తున్న తాగు నీటి నమూనాలను మంగళగిరిలోని ఐపిఎంపిహెచ్ ల్యాబ్, గుంటూరు మెడికల్ కాలేజీ ఆవరణలోని రీజినల్ పిహెచ్ లాబరేటరీలో పరీక్షించారు. 21 ప్లాంట్ల నుండి విక్రయించే నీటిలో హానికారిక బ్యాక్టీరియాను గుర్తించినట్లు కమిషనర్ పి.శ్రీనివాసులు తెలిపారు. ఆయా ల్యాబ్ రిపోర్డును ప్రభుత్వానికి పంపారని, ప్రభుత్వం తక్షణమే ఆయా వాటర్ ప్లాంట్లను వెంటనే సీజ్ చేయాలని ఆదేశించిందని, కలెక్టర్ ఆదేశాల మేరకు వాటర్ ప్లాంట్లు సీజ్ చేశామని పేర్కొన్నారు. ఐపీడీ కాలనీలోని పెరల్స్ ఎంటర్ ప్రైజెస్, నల్లచెరువులోని నీల్ డ్రాప్, శ్రీనివాసరావుతోట 60 అడుగుల రోడ్డులోని మై ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్, చరణ్ వాటర్ ప్లాంట్, రెడ్ల బజార్‌లోని కెపి.రావు ప్లాంట్, సీజ్ అయిన జాబితాలో ఉన్నాయి.

## గత కొన్ని రోజుల నుండి తిరువూరు లో 30.వేలు - తాళం వేశారు - ద్వారం తెరిచారు - అంటూ వస్తున్న కథనాలు అవాస్తవం

**తాళం ఖరీదు 30,వేలు - తాళం వేశారు ద్వారం తెరిచారు -**
**అంటూ ఒక అధికారిపై రాస్తున్న కథనాలు అవాస్తవాలు!**
**ఈ విషయంపై అధికారిని - డీలర్ని ఫోన్ ద్వారా వివరణ అడిగిన నివాస్ ప్రతినిధి!**

**నివాస్ న్యూస్: తిరువూరు న్యూస్:సెప్టెంబర్ 26**

గత కొన్ని రోజుల నుండి ఒక అధికారిని టార్గెట్ చేస్తూ కావాలనే దురుద్దేశంతోనే లేనిపోని కల్పనా కథ లు వార్తలు పత్రికలో ప్రచురణ చేస్తూ ప్రజలను గలిబిలి చేస్తూ ఉన్న సందర్భంలో.

నివాస్,ప్రతినిధి ఆ డీలర్ను ఫోన్ ద్వారా వివరణ అడుగుగా.

ఆడీలర్ అవన్నీ అవాస్తవ్వాలని అధికారి నన్ను


ఏ డిమాండ్స్ చేయలేదని నేను ఎవరికీ డబ్బులు ఇవ్వలేదని 11.వ తేదీ అధికారులు తనిఖీకి వచ్చిన సమయంలో నేను షాపులో లేని కారణంగా అధికారి వారి కార్యాలయానికి పిలిపించి జరిగిన విషయాన్ని అడిగి అనంతరం

నన్ను మరో పర్యాయము అలా జరగకుండా చూసుకోవాలని మందలించారని డీలర్ తెలిపారు. ఆ సందర్భంలో నేను అధికారులకు ఆరోజు జరిగిన విషయంపై స్టేట్మెంట్ కూడా రాసి ఇవ్వటం జరిగిందని ఆ డీలర్ తెలిపారు.

ఆ నేపథ్యంలోనే–:

అధికారిని కూడా డెమోక్రసీ ప్రతినిధి ఫోన్ ద్వారా వివరణ కోరగా ఆ 30.వేలు ఏమిటో

ఆ 15,000, 50,వేలు ఏంటో నాకు తెలియదని నేను ఎవరి వద్ద నుండి డబ్బులు తీసుకోలేదని అటువంటి స్వభావమే నాకు లేదని. అదేవిధంగా నా క్రింద అధికారులు ను వేధిస్తానని ఆ రిపోర్టర్ రాసిన రాతలో నిజాలు లేవని నా కింద ఉన్న ఏ అధికారిని అయినా నేను వేధించాను అని నిరూపిస్తే నాపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చని ఆ అధికారి డెమోక్రసీ ప్రతినిధితో వివరణ ఇచ్చారు. అదేవిధంగా నేను ఎవరి




వద్దనుండో 50.వేల రూపాయలు డిమాండ్ చేసినట్లు కూడా రిపోర్టర్ రాసారని. అదేవిధంగా మోనార్కును అని కూడా రాశారని. నాపై కావాలని దురుద్దేశంతోనే ఈ వార్తలన్నీ రాస్తున్నారని ఆ అధికారి నివాస్,ప్రతినిధితో ఆవేదన వ్యక్తం ఆ రిపోర్టర్ నాపై పెట్టిన వాటిని నిరూపిస్తే పై ఉన్నత అధికారులు నాపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చని ఈ సందర్భంగా ఆ అధికారి తెలిపారు.


పూర్తి వివరాలు మరో సంచికలో


## అమరావతి దేశానికి అధినేత అయినా గురువు వద్ద పాఠాలు చెప్పించుకోవాల్సిందే.

అమరావతి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25 : నాకు జీవితకాల గురువు సీఎం చంద్రబాబు పదో తరగతి వరకు నామమాత్రంగా చదివేవాడిని. ఫండమెంటల్స్‌లో చురుగ్గా లేనని నారాయణ పాఠాలు చెప్పారు . అమెరికా వెళ్లినప్పుడు ప్రొ.రాజిరెడ్డి విద్యా వ్యవస్థ గురించి చెప్పారు. ఈ నలుగురి వల్లే ఇవాళ నేను మీ ముందు నిల్చున్నా. గురువులు చెప్పిన మాటలు, క్రమశిక్షణే నన్ను ఈ స్థాయికి చేర్చింది. యువగళం పాదయాత్రలో నిరుద్యోగ యువతను కలిశాను. అధికారంలోకి వచ్చాక మెగా డీఎస్సీపైనే తొలి సంతకం అని చెప్పా. డీఎస్సీ నిర్వహణ నెవర్ బిఫోర్.. ఎవర్



ఆఫ్టర్. గడిచిన ఐదేళ్లు ఒక్క డీఎస్సీ కూడా పెట్టలేదు. చాలామంది డీఎస్సీ ఆపుతామని ప్రకటించారు. సీబీఎన్ అంటే డీఎస్సీ.. డీఎస్సీ అంటే సీబీఎన్. ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు గారు చెప్పారు. మెగా డీఎస్సీ ఉత్సవ్‌లో మంత్రి నారా లోకేష్










## నేడు తిరుమలలో సీఎం చంద్రబాబు పర్యటన



**తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న చంద్రబాబు. AI కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించనున్న సీఎం శ్రీవారి ప్రసాదానికి సంబంధించి.. మిషన్ ప్లాంట్‌ను ప్రారంభించనున్న చంద్రబాబు. వెంకటాద్రినిలయాన్ని ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు. రూ.102 కోట్లతో వెంకటాద్రి నిలయం నిర్మాణం. వెంకటాద్రి నిలయంలో 4 వేల మంది భక్తులకు వసతి.

# మక్తల్ లో ఘనంగా దీన్ దయాల్ జయంతి వేడుకలు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ చౌరస్తాలో వారి చిత్రపటానికి బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య గారు ఘన నివాళులర్పించారు. వారి యొక్క ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. అదేవిధంగా సేవాపక్ష కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ ఆవరణలో కంకర డస్ట్ వేసి శ్రమదదానం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కల్లూరు నాగప్ప, కుర్వ హనుమంతు బిజెపి అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి , సుకన్య శేఖర్,మాజీ అధ్యక్షులు లక్ష్మణ్ , ప్రతాప్ రెడ్డి, నారాయణ, మాజీ కౌన్సిలర్ బుగ్గన, కొండయ్య, రేణుక నరసింహ, సూర్య ఆంజనేయులు, కృష్ణమూర్తి , భీమేష్ పట్టణ ప్రధాన కార్యదర్శులు నరేందర్, లింగం, టప్ప అశోక్ ఉపాధ్యక్షులు శివరాములు, విద్యాసాగర్ , వన్నడ శ్రీకాంత్ ,సత్య ఆంజనేయులు, అశోక్ గౌడ్ , చిట్యాల రఘువీర్ , శ్రీనివాసులు,బీజేవైఎం జిల్లా నాయకులు మహేష్ నగర్ బీజేవైఎం అధ్యక్షులు నరసింహ, బ్యాటరీ రాజు,గార్లపల్లి రాజు, నాగరాజు గౌడ్ ,రాకేష్, రంకుల ఆంజనేయులు, శ్రీధర్, అరుణ్, రాము, పాపిరెడ్డి, తిరుపతి, నవీన్, మనోహర్ ,తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో మధ్యతరగతి ప్రజలకు మేలు భాజపా సీనియర్ నాయకులు బిజ్వార్ మహేష్ గౌడ్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూర్. మండలం బిజ్వార్ గ్రామం. సామాన్య,మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం జీఎస్టీ లో సమూల మార్పులను తీసుకొచ్చిందని భాజపా సీనియర్ నాయకులు బిజ్వార్ మహేష్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో ఉన్న నాలుగు స్లాబ్ లను రెండు స్లాబ్ లకు తీసుకుని రావడం,అందులోనూ సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే అనేక వస్తువుల్లో టాక్సీలను తొలగించడం జరిగిందని తెలిపారు. కొన్ని వస్తువులకు ఐదు శాతం కుదించడం వల్ల పేదలకు మేలు జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 3.25 కోట్ల మందికి ప్రయోజనం చేకూరడంతో పాటు రూ.35 నుంచి 40 వేల కోట్లు ఆదా అవుతుందని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి పదవి చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు పార్లమెంట్ లో తీసుకునే నిర్ణయాలతో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు మేలు జరుగుతుంటే కొన్ని పార్టీలు గగ్గోలు పెడుతున్నాయన్నారు. రాష్ట్రాల ఆదాయం తగ్గుతుందని రాద్ధాంతం చేస్తున్నారని ఎద్దేవ చేశారు. జీఎస్టీ ని సరళీకృతం చేస్తున్న సమయంలో ధరలు పెరిగాయని విమర్శించిన పార్టీలే నేడు మరోలా అంటున్నాయని పేర్కొన్నారు. ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన సామాగ్రి ధరలు తగ్గడం వల్ల పేదలకు వ్యవసాయ రంగంలో రైతులు ఉపయోగించే పనిముట్ల ధరలు తగ్గడం వల్ల అనేకమంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రపంచంలోని పలు దేశాలు ఆర్థిక మాంద్యంతో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో ప్రధాన మంత్రి పేదల సంక్షేమమే లక్ష్యంగా ధరలు తగ్గింపు చేపట్టడం అభినందనీయమన్నారు. జీఎస్టీ వల్ల కలిగిన ప్రయోజనాలను బిజెపి కార్యకర్తలు వ్యాపారవేత్తలకు,ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు.

# కలెక్టరేట్ విసి హాలులో జాతీయ రహదారుల నిర్మాణాల పై నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు...








నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మను చౌదరి సూచించారు. గురువారం కలెక్టరేట్ విసి హాలులో జాతీయ రహదారుల నిర్మాణాల పై నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణాలకు సంబంధించి రోడ్డు విస్తరణ పై ఉన్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు విస్తరణకు సంబంధించిన కోర్టు కేసులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ రోడ్డు విస్తరణకు ఎదురవుతున్న సమస్యలను పరిశీలించి ప్రతి కేసు పూర్వపరాలు తెలుసుకొని, తీసుకోవలసిన చర్యల పై అధికారులకు అవసరమైన సలహాలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, ఎస్డిసిఎల్ సూపరింటెండెంట్ మాలతి, ఎన్ హెచ్ ఎ పిడిశ్రీనివాసరావు,మేడ్చల్ తహసీల్దార్ భూపాల్, పాల్గొన్నారు.

# హాలో లంబాడి చలో మానుకోట

## మహబూబాబాద్ లో 28 వ తేదీన జరగబోయే లంబాడీల ఆత్మగౌరవ సభకి కాకతీయ యూనివర్సిటీ సంపూర్ణ మద్దతు



**హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 25 న్యూస్**

పెద్ద ఎత్తున తరలి వెళ్తున్న కాకతీయ యూనివర్సిటీ లంబాడి రిజర్వేషన్ ప్రొటెక్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ (%బా౯ా–జీూజ%) విద్యార్థి నాయకులు. మహబూబాబాద్ లో తలపెట్టిన లంబాడీల ఆత్మగౌరవ సభకి తెలంగాణ లోని అన్ని జిల్లాల లంబాడీలు అధిక సంఖ్యలో వెళ్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర లంబాడీ రిజర్వేషన్ ప్రొటెక్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ (%బా౯ా– జీూజ%) స్టేట్ కన్వీనర్లు డా.రాజు నాయక్, వినోద్ లోక్ నాయక్ లు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో లంబాడీలంతా ఐక్యత చాటాలని కొంతమంది స్వార్థపూరిత నాయకులు చేస్తున్న కుట్రాలను తిప్పి కొట్టి రాష్ట్రంలో గిరిజనుల మధ్య చిచ్చురేపడానికి ప్రయత్నం చేస్తున్న కుహన నాయకులకు తగిన బుద్ధి చెప్పే విధంగా లంబాడీలు ఈ దేశ మూలవాసులని తెలియజేస్తూ మన ఆత్మగౌరవం కోసం జరుగుతున్న పోరాటంలో విద్యార్థులు లంబాడీలు ఏకతాటిపై వచ్చి సభను విజయవంతం చేయాలని కాకతీయ యూనివర్సిటీ %బా౯ా జీూజ% కన్వీనర్లు మాలోత్ వెంకట్ నాయక్, రమేష్ నాయక్ లు తెలిపారు. అదేవిధంగా కాకతీయ యూనివర్సిటీలోని లంబాడి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఉన్న లంబాడీలు సొంత ఖర్చులతో మన ఆత్మ గౌరవం చాటడం కోసం మానుకోటకు తరలి రావాలని పెద్ద సంఖ్యలో లంబాడీలు తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు డా. వెంకటేశ్వర్లు, నాగరాజు, అశోక్, ఆలోజి, లీలా ప్రసాద్,గణేష్, సందీప్, కళ్యాణ్ , సుధీర్, తిరుపతి , నరేష్, నెహ్రు,వీరేందర్, రాకేష్, వెంకట్,అనిల్, యాకూబ్, చరణ్ నాయక్, అఖిల్, సుమన్, స్నేహ, నవ్య, భరత్, శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో" ఎక్ దిన్, ఎక్సాత్ సాత్, ఎక్ గంట" కార్యక్రమం....





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం నాగారం సెప్టెంబర్ 25 "ఎక్ దిన్, ఎక్సాత్ సాత్, ఎక్ గంట" కార్యక్రమం – నాగారం మున్సిపాలిటీలో శుభ్రతా దినోత్సవం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న "ఎక్ దిన్, ఎక్సాత్ సాత్, ఎక్ గంట" శుభ్రతా కార్యక్రమం లో భాగంగా, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో ప్రత్యేక శుభ్రతా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం నాగారం మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. మున్సిపాలిటీ సిబ్బంది, కాలనీవాసులు సమిష్టిగా పాల్గొని ఉదయపు శ్రమతో పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ,"ప్రజల భాగస్వామ్యం శుభ్రతలో ఎంతో కీలకమైనది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో శుభ్రతపై అవగాహన పెరుగుతుంది. ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనడం ద్వారా మన వాతావరణం మెరుగవుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ సంతోష్ కుమార్, రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు,మేనేజర్ సురేష్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బి. శ్రావణ్ కుమార్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు ప్రదీప్, ఎ.బాబు,వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్‌లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమం డబుల్ బెడ్‌రూ మ్ కాలనీలోని వాతావరణాన్ని శుభ్రం గా ఆరోగ్యకరంగా మారుస్తూ, ప్రజలలో శుభ్రతపై చైతన్యం తీసుకురావడంలో మైలురాయిగా నిలిచింది.

# కొత్త వైన్ షాప్స్ టెండర్స్ 2025-27 కు సంబంధించిన మేడ్చల్ ఎక్సైజ్ యూనిట్ కు సంబంధించిన కలెక్టర్ సమక్షంలో తీసిన డ్రా ద్వారా కేటాయించడం జరిగింది..





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ కొత్త వైన్ షాప్స్ టెండర్స్ 2025–27 కు సంబంధించిన మేడ్చల్– మల్కాజిగిరి జిల్లాలో మేడ్చల్ ఎక్సైజ్ యూనిట్ కు సంబంధించిన 118 దుకాణాలకు గాను 101 దుకాణాలను ఓపెన్ కేటగిరీ కి, 11 గౌడ కులస్తులకు , 5 షెడ్యూల్డ్ కులాలకు మరియు 1 షెడ్యూల్డ్ తెగలకు , అదేవిధంగా మల్కాజిగిరి యూనిట్ కు సంబంధించిన 88 దుకాణాలకు గాను 68 దుకాణాలను ఓపెన్ కేటగిరీ కు, 12 గౌడ కులస్తులుకు, 7 షెడ్యూల్ కులాలకు, 1 షెడ్యూల్ తెగలకు జిల్లా కలెక్టర్ సమక్షంలో తీసిన డ్రా ద్వారా కేటాయించడం జరిగింది.. ఈ కార్యక్రమము లో జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ మరియు మేడ్చల్, మల్కాజిగిరి యూనిట్ ల జిల్లా ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు....

# కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా బతుకమ్మ వేడుకలు.





నివాస్ న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా:– మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా. ప్రతిరోజు తీరోక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి రోజుకు ఒక తీరు నైవేద్యములు సమర్పించి మహిళలంతా ఎంతో ఉత్సహంగా బతుకమ్మ పండుగ జరుపుకోవడం ఆటలు ఆడడం వారి మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా గురువారం ఐదవరోజు అట్ల బతుకమ్మ ను పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా డిఆర్డిఓ, విద్యా శాఖ, సిపిఓ, మెప్మా, డిటిడిఓ, జిల్లా బిసి, ఎస్సీ, మైనారిటి సంక్షేమ శాఖలు నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకలలో డిఆర్ఓ హరిప్రియతో కలిసి అదనపు కలెక్టర్ బతుకమ్మ ఆడారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పాటలు, నృత్యాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, డిఈఓ విజయ కుమారి, సిపిఓ శేఖర్, జిల్లా బిసి వెల్ఫేర్ ఝాన్సీరాణి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, మైనారిటి అధికారి కాంతమ్మ, ఉపాధి కల్పనాధికారి రాధిక, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డును మింగేస్తున్న అక్రమ కట్టడాలు: అధికారులు ఎక్కడ?







నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారం, సెప్టెంబర్ 25: నాగారం మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. మాస్టర్ ప్లాన్‌లో 200 అడుగుల రోడ్డుకు కేటాయించిన స్థలంలోనే నిర్మాణాలు జరుగుతుండటంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల తీరుపై "చూసీ చూడనట్లు" వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

ప్రజా ఆగ్రహం:

"రోడ్డుపైనే ఇల్లు కట్టడం బహిరంగ దొంగతనం కాదా? అధికారులు ఎక్కడ? అనుమతులు ఎవరు ఇచ్చారు?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

టౌన్ ప్లానింగ్ సిబ్బంది ముడుపులు తీసుకున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

"అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్న అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకుని, విధుల నుంచి తక్షణమే తొలగించాలి. లేకపోతే రోడ్డు సమస్యపై బహిరంగంగా ఉద్యమిస్తాం" అని ప్రజలు హెచ్చరించారు.

అవినీతి ఆరోపణలు:

నాగారం మాస్టర్ ప్లాన్ ప్రకారం 200 అడుగుల రోడ్డు ఈ ప్రాంతానికి ఊపిరి వంటిది. కానీ ఈ ఊపిరిని మూసేస్తున్న అక్రమ నిర్మాణాలపై అధికారులు నిశ్శబ్దం వహించడం ప్రజాస్వామ్యానికి అవమానమని, మున్సిపల్ పాలనపై నల్లముద్ర వేసిందని స్థానికులు విరుచుకుపడుతున్నారు. ఈ అక్రమాలకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది సహకరిస్తున్నారని, అందుకే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వృద్ధాప్య తల్లితండ్రులను పట్టించుకోకపోతే ఆస్తి అనుభవించే హక్కు లేదు సుప్రీంకోర్టు

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలకు వారి ఆస్తులను అనుభవించే హక్కు లేదని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. అలా ప్రవర్తించే సంతానాన్ని బయటకు వెళ్లగొట్టొచ్చని తేల్చిచెప్పింది. బిడ్డల నిరాదరణకు గురయ్యే తల్లిదండ్రులకు 2007లో ప్రభుత్వం తీసుకొచ్చిన తల్లిదండ్రుల వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం అండగా నిలుస్తుందని వ్యాఖ్యానించింది. కుమారుడు తమ సంరక్షణ బాధ్యతలు చూసుకోవడం లేదంటూ మహారాష్ట్రకు చెందిన 80 ఏళ్ల వృద్ధ జంట సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఈ తీర్పు వెలువడింది. తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ చట్టం ప్రకారం.. ఏర్పాటైన ట్రైబ్యునళ్లు..కన్నవారిని పట్టించుకోని బిడ్డల విషయంలో సత్వర విచారణ జరుపుతాయని తెలిపింది. ఇలాంటి వివాదాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు బదిలీ చేసిన ఆస్తిపై యాజమాన్య హక్కులు తిరిగి బాధితులకే దక్కేలా ఆదేశించే అధికారం ఆ ట్రైబ్యునళ్లకు ఉంటుందని ధర్మాసనం స్పష్టంచేసింది.



# గొల్ల బుద్ధారం తండాలో తీజ్ నిమజ్జనం కార్యక్రమం


## తీజ్ చివరి రోజు పాల్గొన్న లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్





భూపాలపల్లి జిల్లా సెప్టెంబర్ 25 న్యూస్ భూపాలపల్లి జిల్లా గ్రామం గొల్ల బుద్ధారం పెద్ద తండా లో తీజ్ ఉత్సవాలుతొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా జరుపుకునే పండుగ ఏక్ జాత్-ఏక్ వాత్ -ఏక్ వాట్ బంజారాకుటుంబం ఒకే వేదికపై మనసంస్కృతిసాంప్రదాయాలను విశ్వవ్యాప్తిగా చేస్తూ రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో గోర్ బంజారా పవిత్ర పండుగ అయినా తీజ్ ఉత్సవాలను తీజ్ ఉత్సాహ కమిటీ అధ్యక్షులు లావుడియా గోపాల్ నాయక్ అజ్మేర ప్రభు అజ్మీర జైపాల్ నునావత్ రాజునాయక్ లావుడియారాము నాయక్ దాసు నాయక్ అజ్మీర గోపీనాయక్ బికన్ నాయక్ అజ్మీర సర్దార్ రతన్ నాయక్ మొదలైనవారు కమిటీ సభ్యులందరూ మహిళలుపెద్ద ఎత్తున హాజరై తీజ్ తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. చివరి రోజు భారీ వర్షం లో కూడా అమ్మాయిలు మహిళలు గ్రామపెద్ద మనుషులుయూత్ అందరూకలిసివర్షమును కూడా లెక్కచేయకుండాతీజ్ బుట్టలను నిమజ్జనానికి భారీ ఎత్తున తరలివచ్చిన గ్రామ ప్రజలు ఆటపాటలతో నిమజ్జనంచేయడం జరిగింది ఇందులో ముఖ్యంగా లంబాడి లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ గ్రామ పెద్ద మనుషులు అజ్మేర ప్రభు అజ్మీర రంజిత్ డాక్టర్ చందు జరుపుల ధన్ సింగ్ గోవర్ధన్ రామన్న మీజిత్ రామ్ ప్రతాప్ సంత్రామ్ పాండు రవి పరం నాయక్ బాబు నాయక్లావుడియారఘురాంఉదయ్ సింగ్ జల్ సింగ్ బాలు నాయక్ గణపతి లావుడియా గోవర్ధన్ హేమానాయక్ సునీల్ జైపాల్ సందీప్ఉదయ్ సింగ్ సంతోష్ జల్ సింగ్ రాజు నాయక్ కార్తీక్ సర్దార్ నవీన్ రాములు నాయక్ రాజన్న సందీప్ సంతోష్ రామ్ దాస్ లావుడియా నవీన్ రాములు అజ్మేర జగన్ గోవింద నాయక్ సమ్మయ్య అసిలాల్ రాజన్న రతన్ సింగ్ సంత్ రామ్ వసంత్ రామ్ రామన్న మొదలైన వారు పాల్గొని గొల్లబుద్ధారం పెద్దతండలో తీజ్ ఉత్సవాలను చివరి రోజు కాబట్టి ఊరేగింపులతో నిమజ్జనం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి సహకరించిన కాలనీ పెద్దమనుషులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్న కమిటీ సభ్యులు

# ప్రారంభమైన మెగా డీఎస్సీ విజేతల సభ.




**అమరావతి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

డీఎస్సీలో టీచర్లుగా ఎంపికైన 15,941 మంది అభ్యర్థులు. సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్ సహా మంత్రులు, ఎమ్మెల్యేలు. మెగా డీఎస్సీ విజేతల సభకు వచ్చిన బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. 1994 నుంచి 2025 వరకు 14 డిఎస్సీలను నిర్వహించిన చంద్రబాబు. 1,96,619 టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనతను దక్కించుకున్న తెలుగుదేశం, కూటమి ప్రభుత్వాలు. 2025 ఏడాదిల మెగా డీఎస్సీ ప్రక్రియను 150 రోజుల్లో పూర్తి చేసిన మంత్రి నారా లోకేష్. 106 కేసులతో మెగా డీఎస్సీ ప్రక్రియను అడ్డుకునే యత్నం అయినా అడ్డంకులను అధిగమించి... డీఎస్సీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టడంపై అభ్యర్థుల్లో ఆనందం. అన్ని జిల్లాల నుంచి నియామక పత్రాలు అందుకునేందుకు కుటుంబ సభ్యులతో తరలి వచ్చిన కొత్తగా రిక్రూట్ అయిన టీచర్లు. మెగా డిఎస్సీలో అత్యధికంగా కర్నూలు జిల్లాలో 2590 టీచర్ పోస్టుల భర్తీ. టీచర్లుగా నియమితులైన వాళ్లల్లో 7,955 మంది మహిళలు... 7,986 మంది పురుషులు. పురుషులతో సమానంగా దాదాపు 50 శాతం మంది ఎంపిక కావడం మెగా డీఎస్సీ విశిష్టత. సభా ప్రాంగణానికి 7 బస్సుల్లో చేరుకున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు. జిల్లాల వారీగా నేతలకు బస్సులు కేటాయింపు. సభకు వచ్చిన వారికి ర్యాంప్ పై నుంచి అభివాదం చేసిన సీఎం చంద్రబాబు. ముఖ్యమంత్రి వెంట మంత్రి లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్.

# కాళేశ్వరంపై మొదలైన సీబీఐ ఎంక్వైరీ.!




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25 కాళేశ్వరంలో భాగంగా సుందిళ్ల,అన్నారం,మేడిగడ్డ బ్యారేజీల అవకతవకలపై తెలంగాణ ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కాళేశ్వరం ప్రాజెక్ట్ పై ప్రాథమిక విచారణ ప్రారంభించింది సీబీఐ. ప్రాజెక్ట్ లో అవకతవకలు, నిధుల దుర్వినియోగం, అవినీతి ఆరోపణలపై ప్రాథమిక ఎంక్వైరీ మొదలు పెట్టింది. ఎన్డీఎస్ ఏ రిపోర్ట్, జస్టిస్ పీసీ ఘోష్ కమీషన్ రిపోర్ట్స్ పై ప్రాథమిక దర్యాప్తు చేస్తోంది సీబీఐ. అయితే ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు.. ప్రాథమిక దర్యాప్తు తర్వాత సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసే అవకాశం ఉంది.

సెప్టెంబర్ 1న కాళేశ్వరంపై కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిన సంగతి తెలిసిందే.. ఎన్డీఎస్ ఏ రిపోర్ట్ ఆదారంగా సీబీఐ ఎంక్వైరీ చేయాలని విజ్ఞప్తి చేసింది. కాళేశ్వరం కార్పొరేషన్ ,అంతరాష్ట్ర అంశాలపై విచారించాలని రిక్వెస్ట్ చేసింది. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయంపై విచారించాలని లేఖలో తెలిపింది. కాళేశ్వరంలో భారీగా అవకతవకలు జరిగాయని లేఖలో తెలిపింది ప్రభుత్వం. డిజైన్, క్వాలిటీ, లోపాలవల్లే నిర్మాణ వైఫల్యమని ఎన్డీఎస్ఏ రిపోర్టు ఇచ్చిందని తెలిపారు. ఎన్డీఎస్ రిపోర్ట్ ఆధారంగా సీబీఐ విచారణ జరపాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేసింది. ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు, అధికారులు, ప్రైవేట్ కంపెనీలపై విచారణ జరపాలని కోరింది. సీబీఐకి పూర్తిగా సహకరిస్తామని తెలిపింది. తెలంగాణలో సీబీఐని నిషేదిస్తూ 2022 ఆగస్టు 30న కేసీఆర్ ఇచ్చిన జీవో 51ను రద్దు చేసింది ప్రభుత్వం. తెలంగాణలో సీబీఐని అనుమతిస్తూ జీవో నంబర్ 104ను రిలీజ్ చేసింది. పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును అసెంబ్లీలో చర్చించిన ప్రభుత్వం కాళేశ్వరంపై విచారణను సీబీఐకి అప్పగిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కాళేశ్వరంపై విచారణను సీబీఐకి అప్పగిస్తూ కేంద్రానికి లేఖ రాశారు.

# సౌత్ జోన్ అథ్లెటిక్స్‌లో భద్రాద్రి జిల్లా అథ్లెట్లకు రెండు పతకాలు




**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నాగార్జున యూనివర్శిటీ స్టేడియంలో జరిగిన సౌత్ జోన్ నేషనల్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు రాణించారు. జిల్లా నుంచి 7 మంది అథ్లెట్లు తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించగా, భద్రచలం క్రీడాకారిణి బి. పృద్వీక కిడ్స్ జావెలిన్ త్రోలో రజత పతకం, ఎస్.కె. అమ్రిన్ జావెలిన్ త్రోలో కాంస్య పతకం సాధించారు. ఈ విజయంపై జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారులను, కోచ్‌లు పి. నాగేందర్, జన్ను గిరిప్రసాద్‌లను జిల్లా క్రీడల అధికారి ఎం. పరంధామరెడ్డి, రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరి కె.సారంగపాణి, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేశ్,జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు జి. రాధాకృష్ణ అభినందించారు.

# రాష్ట్రస్థాయిలో.జూనియర్ షూటింగ్ బాల్ పోటీలో సత్తా చాటిన విద్యార్థులు.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురులో జరిగిన 33 జిల్లాలు పాల్గొన్న,44వ జూనియర్ షూటింగ్ బాల్ బాలబాలికల పోటీలలో నారాయణపేట జిల్లా, మహబూబ్నగర్ జిల్లా బాలికలు జట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఆధ్వర్యంలో పాల్గొని, రాష్ట్రస్థాయి క్రీడల్లో అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి, మహబూబ్నగర్ జట్టు 9 జిల్లాలను ఓడించి మూడవ స్థానం పొందినది, అలాగే నారాయణపేట జిల్లా బాలికల జట్టు 8 జిల్లాలను ఓడించి నాలుగో స్థానం పొంది, ఈ నెల 24న జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి రీతురాజ్ తోమర్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సిహెచ్ ఐలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ద్వారా ట్రోఫీ, మెడల్స్, సర్టిఫికెట్స్ ను అందుకున్నారని బి.గోపాలం సంతోషాన్ని వ్యక్తపరిచారు. బాలుర జట్టు 4 జిల్లాలతో మాత్రమే ఆడి గెలిచారు. మహబూబ్నగర్, నారాయణపేట జిల్లా బాలికల జట్లు గెలవడానికి క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి, గెలుపుకు కృషి చేసిన క్రీడాకారిణులు స్రవంతి, శ్రీజ, కీర్తి, రాధా, సువర్ణ, దివ్య, ప్రవీణ, కళ్యాణి లను రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యాంజనేయులు, కోచ్ రమేష్ కుమార్ అభినందించారు. నవంబర్లో ఉత్తర ప్రదేశ్ గజియాబాద్ లో జరుగు షూటింగ్ బాల్ జాతీయ స్థాయి క్రీడలకు 5 మంది బాలికలు ఎంపిక అవుతారని బి.గోపాలం తెలిపారు. త్వరలో రాష్ట్ర జట్టును ప్రకటిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు ఆర్ స్వప్న, నారాయణపేట పి ఈ టి స్వప్న, వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.

షూటింగ్ బాల్ క్రీడలను గత 3 సంవత్సరముల నుండి గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపజేసి, క్రీడా ఆణిముత్యాలను వెలికితీసి, 52 మందిని జాతీయస్థాయి క్రీడలకు పంపిన బి.గోపాలమును ఇండియా షూటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శి రీతూరాజ్ తోమర్ ఘనంగా సన్మానించి, అభినందించి, 2025 -2029 కి గాను జరిగిన రాష్ట్ర ఎన్నికలలో రెండోసారి ఏకగ్రీవంగా బి.గోపాలమును తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ ప్రథమ ఉపాధ్యక్షునిగా నియమించి , అభినందించారు. ఇండియా, రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ వారికి బి.గోపాలం కృతజ్ఞతలు తెలియజేశారు.

# బతుకమ్మకు రాజకీయ రంగు పులుముతున్న బీ.ఆర్.ఎస్. కాంగ్రెస్

## భారతీయ జనతా పార్టీ ములుగు







హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25

తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను చిల్లర రాజకీయాలకు వాడుకుంటూ, ఆ అమ్మవారిని కొలిచే నవరాత్రులను అపహాస్యం చేస్తున్న బీ.ఆర్.ఎస్. - కాంగ్రెస్ పార్టీలు. పవిత్రమైన దేవీ శరన్నవరాత్రులలో తెలంగాణ ఆడబిడ్డలు నిష్టగా, భక్తి శ్రద్దలతో జరుపుకునే బతుకమ్మ పండుగను, బీ.ఆర్.ఎస్. - కాంగ్రెస్ ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకోవడానికి వాడుకోవడం హిందూ పండుగల పట్ల వారికి ఉన్న గౌరవాన్ని చూపిస్తుంది. ఇదే చిల్లర వేషాలు ఇతర మతాల

పండుగలకు చేస్తే, చింతబరిగె తోని వీపు విమానం మోత మోగిస్తారని తెలుసు. బీ.ఆర్.ఎస్. - కాంగ్రెస్ పార్టీల హిందూ వ్యతిరేక విధానాలను ప్రజలు గ్రహిస్తున్నారు.. త్వరలో వారికి బుద్ధి చెప్పటం ఖాయం.

# గిరిజన ఇంజనీరింగ్ శాఖ పాల్వంచలో ఉద్యోగుల శ్రమదానం




**నివాస్ న్యూస్ పాల్వంచ**

స్వచ్ఛ హి సేవా కార్యక్రమలో భాగంగా పాల్వంచ డిప్యూటీ ఇంజనీర్ కార్యాలయ ఆవరణ నందు అధికారులు సిబ్బంది శ్రమదానం చేయడం జరిగింది. ఈ మేరకు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ఐఏఎస్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులు తమ తమ కార్యాలయాలలో ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గిరిజన ఇంజనీరింగ్ శాఖ పాల్వంచ డిప్యూటీ ఇంజనీర్ మధుకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది కలిసి కార్యాలయ ఆవరణలో గుంటలు పూడ్చి, కలుపు మొక్కలను తొలగించారు. కార్యాలయ ప్రాంగణం చుట్టుపక్కల పరిసరాలను శుభ్రపరచి శుచిత్వ, స్వచ్ఛ వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఇంజనీర్ మధుకర్ మాట్లాడుతూ.. ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ ద్వారా "శ్రమదానం చేశామని, ఇది సమాజానికి మంచి సందేశం చేరుతుందనీ...ప్రతి ఉద్యోగి తన వంతు కృషి చేస్తేనే శుభ్రమైన పర్యావరణం సాధ్యం అవుతుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ఇంజనీర్లు శ్రీకాంత్, యోగేష్, యశ్వంత్‌తో పాటు ఆఫీస్ సిబ్బంది సైతం పాల్గొని సేవా తత్వాన్ని చాటుకున్నారు.

# షిర్డీసాయి ఆలయంలో అన్నదానం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పట్టణంలోని షిర్డీసాయి ఆలయంలో గురువారం స్థానికులు కిరణ్ డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు చీరాల క్రిష్ణమూర్తి, మాధవి దంపతులు అన్నదానం చేపట్టారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత దాదాపు 300 మంది వరకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సాయి కిరణ్, డాక్టర్ సాయి కీర్తి, సాయి వర్ధన్, సుజాత టీచర్, ఆశన్న, మామిళ్ల పృథ్వీ రాజ్, విద్యా సాగర్, ఆలయ కమిటీ సభ్యులు రాము, తదితరులు పాల్గొన్నారు.


# ఉపరాష్ట్రపతి, సీఎంతో కలిసి తిరుమలలో వేంకటాద్రి నిలయం వసతి సముదాయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్



తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25 తిరుమలః తిరుమలలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబునాయుడుతో కలిసి వేంకటాద్రి నిలయం వసతి సముదాయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీవారి భక్తుల కోసం నూతనంగా నిర్మించిన వేంకటాద్రి నిలయం యాత్రికుల వసతి సముదాయం(పీఏసీ-5)తో పాటు శ్రీవారి ప్రసాదమ్స్ ఇన్ గ్రెడియంట్స్- విజన్ బేస్డ్ స్టోరింగ్ మెషిన్(లడ్డూ నాణ్యత యంత్రం) ను ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబునాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా భవనం ప్రాంగణానికి చేరుకున్న రాధాకృష్ణన్, చంద్రబాబునాయుడుకు మంగళవాయిద్యాలతో అధికారులు ఘనస్వాగతం పలికారు. శ్రీ వేంకటేశ్వరస్వామికి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి వేంకటాద్రి నిలయం(పీఏసీ-5) ను లాంఛనంగా ప్రారంభించారు. సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవనం మొత్తం కలియతిరిగి భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. వసతి గృహం బుకింగ్ కౌంటర్ ను ఉపరాష్ట్రపతితో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రాంనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుతో కలిసి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి లోకేష్అనంతరం సీఎం చంద్రబాబుతో కలిసి తిరుమల వైకుంఠం క్యూకాంప్లెక్స్-1 లో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్( ఐసీసీసి) ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సీఎం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు బుధవారం రాత్రి శ్రీవారిని దర్శించుకున్న అనంతరం పద్మావతి అతిథి గృహంలో సీఎం చంద్రబాబుతో కలిసి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

# నూతన వైన్ షాప్ టెండర్ల ప్రక్రియ ప్రారంభం.


ANNEXURE - I

Schedule for Drawl of Lots for Retail Liquor A4 Shops for License period 2025-27

| Sl. No. | Activity | Date |
|---|---|---|
| 1 | 2 | 3 |
| 1 | District Collectors to draw lots for identification of shops allotted to Gouds, SCs and STs. | 25.09.2025 |
| 2 | Issuance of notification | 26.09.2025 |
| 3 | Start of receipt of application | 26.09.2025 |
| 4 | Close of receipt of application | 18.10.2025 |
| 5 | Drawl of lots for selecting licensee | 23.10.2025 |
| 6 | Payment of 1st instalment of Retail Shop Excise Tax (RSET) | 23.10.2025 & 24.10.2025 |
| 7 | Shops opening | 01.12.2025 |

Sd/- C. Hari Kiran, IAS
Commissioner of Proh. & Excise

// ATTESTED//

Assistant Commissioner (Hqrs)

నివాస్ న్యూస్ ప్రతినిధి.తెలంగాణ రాష్ట్రం లో నూతన వైన్ షాపుల ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో మద్యం షాపుల టెండర్లకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు అన్ని జిల్లాల ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీచేసింది. 25 వ తేదీ నుండి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం కానుంది. వచ్చే నెల అక్టోబర్ 18 వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. మద్యం దుకాణాల డ్రా అక్టోబర్ 23 వ తేదీన జరగనుంది. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన మద్యం పాలసీ అమలులోకి రానుంది అని ప్రభుత్వం ప్రకటించింది. అయితే గతంలో రెండు లక్షలు ఉన్న రుసుమును, 3 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. టెండర్లలో పాల్గొనే వారు 3 లక్షల రుసుం చెల్లించి టెండర్లలో పాల్గొనాల్సి ఉంటుందీ

# సమస్యల వలయంలో రహదారులు..

## రోడ్డు నిర్మాణం లోపంపై న్యాయసేవాధికార సంస్థలో ఫిర్యాదు



**నివాస్ న్యూస్ లక్ష్మీదేవిపల్లి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో రోడ్డు నిర్మాణం చేపట్టడం లేదని సీనియర్ జర్నలిస్ట్ రెశ్వంత్ జిల్లా న్యాయసేవాధికార సంస్థలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన సంస్థ కార్యదర్శి యం.రాజేందర్, కేసు పి.ఎల్.సి.యస్.ఆర్. నెంబర్ 972/2025 గా నమోదు చేసి,ప్రతివాదులైన జిల్లా కలెక్టర్,కొత్తగూడెం శాసనసభ్యులు,సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్,జిల్లా పంచాయతీ రాజ్ అధికారి,డివిజనల్ ఇంజనీర్ (ఆర్అండ్‌బీ)లకు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 29న ఉదయం 10.30 గంటలకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు. గత రెండు సంవత్సరాలుగా పోస్టాఫీస్ సెంటర్ కోర్టు శేషగిరి నగర్ హేమచంద్ర పురం రోడ్ పూర్తిగా దెబ్బతిన్నదని, వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, ధూళి వల్ల కాలుష్యం పెరిగి పాదాచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సింగరేణి టిప్పర్ల రాకపోకల కారణంగా భారీ గుంతలు ఏర్పడి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రెశ్వంత్ తెలిపారు. స్థానిక ప్రజలు పలుమార్లు ధర్నాలు, రాస్తారోకోలు చేసినా పాలకులు, అధికారులు స్పందించలేదని, బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకొని రోడ్డు పనులు ప్రారంభించాలని ఫిర్యాదుదారుడు కోరారు.

# ఘనంగా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

## అన్నదానం చేసిన బీజేపీ ధార్మిక సెల్ జిల్లా అధ్యక్షుడు గుమలాపురం సత్యనారాయణ



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 28వ వార్డులోని 168వ పోలింగ్ బూత్ వద్ద మహోనీయుడు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సేవాహి కార్యక్రమం ద్వారా వృద్ధులు, దివ్యాంగులకు ఉచితంగా పోషక ఆహార భోజన పొట్లాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ సీనియర్ నాయకుడు,ధార్మిక సెల్ జిల్లా అధ్యక్షుడు గుమలాపురం సత్యనారాయణ ఉపాధ్యాయ జీవితం,ఆయన ఆలోచనలు, సేవా భావం గురించి వివరించారు.ఈ వేడుకలో వి. రామారావు,వినోద,సావిత్రి, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు:మండల అధ్యక్షుడు శంభు నాయక్

## పాల్గొన్న బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి.హాథిరామ్ నాయక్



**నివాస్ న్యూస్ టేకులపల్లి**

టేకులపల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి (అంత్యోదయ దివస్) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మండల అధ్యక్షులు తేజవత్ శంభు నాయక్ నేతృత్వంలో నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి.హాథిరామ్ నాయక్ మాట్లాడుతూ, "దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం.భారతదేశం స్వతంత్ర,స్వావలంబన దేశంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.వ్యక్తివాదం, సామ్యవాదం, కమ్యూనిజం, పెట్టుబడిదారీ వంటి పాశ్చాత్య భావాలను విడిచిపెట్టి మన సంప్రదాయ విలువలపై నడవాలని ఆయన పిలుపునిచ్చారు". ఈ సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు దరావత్ దారవ్ సింగ్,మండల ప్రధాన కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్,బానోతు రాజు, రాందాస్,ఉదయ్,లక్ష్మణ్, సుగుణ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల ఛలో సెక్రటేరియట్..



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారిన అన్ని వర్గాల ప్రజలు ఫ్రీ బస్సులో వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనకు దిగిన అంగన్వాడీలు రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్

# సాహితీ ఇన్‌ఫ్రా కేసులో కీలక మలుపు ఈడీ విచారణకు జగపతిబాబు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

నటుడు జగపతిబాబు ఈడీ ఎదుట హాజరయ్యారు. ఆయనను నాలుగు గంటల పాటు అధికారులు విచారించినట్లు సమాచారం. సాహితీ ఇన్‌ఫ్రా కేసులో జగపతిబాబును ఈడీ విచారణకు పిలిచింది. సాహితీ తరపున పలు ప్రకటనలో నటించిన జగపతిబాబుకు, సాహితీ కంపెనీకి మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగాయన్న ఆరోపణల మధ్య ఆయనను ఈడీ విచారించింది. సాహితీ లక్ష్మీనారాయణ కంపెనీ అకౌంట్‌లో నుంచి జగపతిబాబుకు నగదు బదిలీ అయినట్లు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. పెద్ద మొత్తంలో డబ్బులు బదిలీ అయినందున జగపతిబాబును పిలిచి విచారించినట్లు వెల్లడించారు. జగపతిబాబుకు సాహితి నుంచి వచ్చిన డబ్బులకు సంబంధించి సమాచారం తెలుసుకున్నామని అధికారులు స్పష్టం చేశారు. సాహితీ ఇన్ఫ్రా, ప్రీ లాంచింగ్ పేరుతో అపార్ట్‌మెంట్లు, విల్లాల నిర్మాణం పేరిట కొనుగోలుదారుల నుంచి రూ.248.27కోట్ల మేర వసూలు చేసి, నిర్మాణాలు చేపట్టకుండా మోసానికి పాల్పడిందని ఈడీకి ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు సాహితీపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసి ఈడీ దర్యాప్తు చేసింది. సాహితీ నిర్వాహకులు రూ.126కోట్లు కొనుగోలు దారుల నుంచి వసూలు చేసినట్టు ఈడీ అధికారులు గుర్తించారు. ఆ డబ్బులతో పలు ఆస్తులను కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఈ మేరకు అధికారులు ఆస్తులను గుర్తించి జప్తు చేశారు. సాహితీ కేసులో మరింత లోతైన విచారణలో భారీ ఎత్తున స్కామ్ జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. దీనిలో భాగంగానే సాహితీ ఇన్ఫ్రాకు ప్రకటనలు చేసిన నటినటులను కూడా ఈడీ విచారిస్తోంది..

# 13 గంటల పని విధానం వద్దు

**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

తాడేపల్లి రూరల్ : కార్మిక హక్కులను కాలరాస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 13 గంటల పని విధానాన్ని విరమించుకోవాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి డిమాండ్ చేశారు. కొలనుకొండలోని కార్యాలయంలో ఐద్వా రాష్ట్ర విస్తృత సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి అధ్యక్షత వహించగా రమాదేవి మాట్లాడుతూ 13 గంటల పని విధానాన్ని ఐద్వా పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించడమే కాక కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. మహిళలు ఇప్పటికే ఇంటి పని చేస్తూ, కుటుంబ పోషణ కోసం బయట పనిచేసే పరిస్థితుల్లో అదనపు పనిభారాన్ని మహిళా కార్మికులపై వేసే విధంగా తీర్మానం చేయడం దుర్మార్గమన్నారు. ఇది అమలైతే మహిళలు కుటుంబంతో గడిపే సమయం, మానవ సంబంధాలను కోల్పోయే పరిస్థితి దాపురిస్తుందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని, ఎమ్మెల్యేలు, మంత్రులకు విన్నవిస్తామని చెప్పారు.

# తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో ఫేజ్-1ను స్వాధీనం చేసుకోనుంది



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25 ఎల్ టి ఎం ఆర్ హెచ్ ఎల్ యొక్క 13,000 కోట్ల రుణాన్ని ప్రభుత్వం స్వీకరించనుంది. L&Tకి (ఒకసారి) ఈక్విటీ సెటిల్‌మెంట్‌గా 2,000 కోట్లు చెల్లించడం. ఇది GoI ఫేజ్ 2 విస్తరణను ప్రాసెస్ చేయడానికి మార్గం సుగమం చేస్తుంది. టేకోవర్ యొక్క షరతులు చట్టపరమైన/చట్టబద్ధమైన సమ్మతితో రూపొందించబడతాయి. L&T ఫేజ్ 2లో ఈక్విటీ భాగస్వామిగా పాల్గొనడానికి నిరాకరించింది (వారు రవాణా రాయితీ ఆస్తుల యాజమాన్యం/నిర్వహణ నుండి నిష్క్రమించారు). L&T ప్రారంభంలో GoTG LTMRHL యొక్క రుణాన్ని (ది?13,000 కోట్లు) స్వాధీనం చేసుకోవాలని ం ది 5,900 కోట్ల ఈక్విటీని చెల్లించాలని సూచించింది. GoTG ఇప్పటికీ ?2,100 కోట్లు (2022 రాయితీ ఒప్పందం ప్రకారం అంగీకరించిన 3,000 కోట్ల రుణం) చెల్లించాలని వారు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సీనియర్ అధికారులతో కలిసి ఈరోజు (గురువారం) ఎల్ అండ్ టి గ్రూప్ సిఎండి ఎస్.ఎన్. సుబ్రహ్మణ్యన్ మరియు సీనియర్ ఎల్ అండ్ టి అధికారులతో సమావేశం నిర్వహించి, తదుపరి చర్యలపై చర్చించారు.

# కార్మిక బంధు ఎమ్మెల్యే జిఎంఆర్

## మంబాపూర్ ఎస్వీఎస్ పరిశ్రమలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం..

## యాజమాన్యంతో చర్చించి కుటుంబానికి నష్టపరిహారం అందజేత..

**పటాన్చెరు నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

కార్మిక నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గం లోని కార్మికులకు అండగా నిలుస్తూ వారి భవిష్యత్తుకు అండగా నిలుస్తున్నారు. పొట్ట కూటికోసం కుటుంబాలను విడిచిపెట్టి దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి నియోజకవర్గంలోని వివిధ పరిశ్రమలలో దినసరి కూలీలుగా పని చేస్తూ ప్రమాదాల్లో మృతి చెందిన వారికి నేనున్నా అంటూ వారికి భరోసా అందిస్తున్నారు. తాజాగా గుమ్మడిదల మండలం మంబాపూర్ పరిధిలోని ఎస్వీఎస్ రెఫకంప్ పరిశ్రమలో దినసరి కూలీగా పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అభిషేక్ (21) రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. కార్మికుడికి తగిన న్యాయం చేయాలని కోరుతూ మృతుడి కుటుంబ సభ్యులతో పాటు ఉత్తరాది రాష్ట్రాల సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. పరిశ్రమ ప్రతినిధులతో చర్చించారు. నిరుపేద కుటుంబం నుండి వచ్చిన మృతుడు అభిషేక్ కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అసంఘటితరంగ కార్మికులతో ప్రమాదకర విధులు అప్పగించడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జిఎంఆర్ సూచన మేరకు.. మృతుని కుటుంబానికి 25 లక్షల రూపాయల



నష్టపరిహారంతో పాటు అంత్యక్రియలకు లక్ష రూపాయలు అందించేందుకు యాజమాన్యం అంగీకరించింది. ఈ మేరకు గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో పరిశ్రమ ప్రతినిధులు, ఉత్తరాది సంక్షేమ సంఘం సభ్యుల సమక్షంలో మృతుని కుటుంబీకులకు 25 లక్షల రూపాయల నష్టపరిహారం చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమలలో విధులు నిర్వర్తిస్తున్న లక్షలాదిమంది అసంఘటితరంగా కార్మికుల సంక్షేమానికి యాజమాన్యాలు కట్టుబడి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజయ్ సింగ్, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ ఉత్సవం ద్వారా 16,000 మంది కొత్త టీచర్లు నియామక ఉత్తర్వులు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూ సెప్టెంబర్ 25**

గురువారంరోజు మెగా డీఎస్సీ ఉత్సవ్ ద్వారా సుమారు 16వేలమంది కొత్త టీచర్లకు నియామక ఉత్తర్వులు అందించడం సంతోషంగా ఉంది. ఇది నా జీవితంలో మరపురాని రోజు.



రాష్ట్ర ప్రజలందరి ఆశీస్సులతో మాకు మూడుతరాలు డీఎస్సీ ప్రకటించే అవకాశం వచ్చింది. ఎన్. టి ఆర్. చంద్రబాబుగారి తర్వాత నాకు ఈ అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నా. మోడల్ ఎడ్యుకేషన్ అంటే ఫిన్ ల్యాండ్, డిల్లీ మాత్రమే కాదు, ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రపంచానికి చాటాలని కొత్త ఉపాధ్యాయులందరికీ పిలుపునిస్తున్నాను. తెలుగుదేశం పార్టీ విద్యకు ఎప్పుడూ ఫస్ట్ ప్రయారిటీ ఇస్తోంది. సీబీఎన్ అంటే డిఎస్సీ. డి ఎస్ సి అంటేనే టిడిపిగా పేరుపడింది. ఇప్పటివరకూ 14 సార్లు డీఎస్సీలు నిర్వహించి 2 లక్షల టీచరు పోస్టులు భర్తీ చేశాం. సెప్టెంబర్ 5న టీచర్స్ డేకి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ఆయన సీఎంగా ఉన్నప్పుడు నిర్వహించిన డీఎస్సీలో ఎంపికైన వారు చేతులు ఎత్తండని కోరితే...హాలులో 99 శాతం మంది చేతులు ఎత్తారు. ఇదీ తెలుగుదేశం పార్టీ ఘనత....ఇదీ చంద్రబాబు డీఎస్సీల చరిత్ర.

# రిజర్వేషన్లు ఖరారు తెలంగాణలో ఎన్నికల సందడి!

హైదరాబాద్నివాన్ న్యూన్ సెప్టెంబర్ 25రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల సంఘం లేఖ రాసింది.బి అన్నీ అనుకూలిస్తే ఈ నెల 29వ తేదీన షెడ్యూల్ రిలీజ్ చేస్తామని పేర్కొంది. దీనికి అవసరమైన ఎలక్షన్ ప్లాన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది. నెల వ్యవధిలో ఎన్నికలు ముగించేలా ఏర్పాట్లు చేశామని, ఇప్పటికే ఓటర్ల జాబితాను ప్రచురించినట్టు వెల్లడించింది. వార్డు సభ్యుడి నుంచి జెడ్పీ స్థానాల వరకు జిల్లాల కలెక్టర్లు రిజర్వేషన్లు రూపొందించారు. ఆయా నివేదికలను



ఇవాళ సాయంత్రానికి ప్రభుత్వానికి అందజేస్తారు. వాటి ఆధారంగా ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేయనుంది. అనంతరం ఎన్నికల సంఘం షెడ్యూల్ రిలీజ్ చేస్తుంది. అయితే మహిళలకు 50 శాతం రిజర్వేషన్లను త్వరలో డ్రా పద్ధతిలో నిర్ణయించారు.

# అంగన్వాడి కేంద్రాలకు దసరా సెలవులు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం..


OFFICE OF THE DIRECTOR, WOMEN DEVELOPMENT AND CHILD WELFARE DEPARTMENT, TELANGANA STATE HYDERABAD.

Memo.No.5076/ICDS-1/2018, Dt: 25.09.2025.

Sub: WD&CW Dept. - ICDS - Dasara holidays to all AWCs from 27.09.2025 to 04.10.2025 - Issue THR instead of hot cooked meal - Certain instructions issued - Reg.

Ref: 1. T.O.Circular Memo No.5076/ICDS-1/2018, Dt: 22.09.2025
2. Representation received from Anganwadi Teachers & Helpers.
3. Note orders of the Hon'ble Minister for Panchayati Raj & Rural Development, Rural Water Supply, Women and Child Welfare Dept.

@@@@@

Attention is invited to the subject and reference cited.

Vide reference 2nd cited, representation received from the Anganwadi Teachers & Helpers requesting to declare the holidays to all AWCs in the State on the occasion of Dasara from 27.09.2025 to 04.10.2025 (08 days).

In view of the above, permission is hereby accorded for sanction of Dasara Holidays to all the Anganwadi Teachers & Helpers from 27.09.2025 to 04.10.2025 (08 days) permitted for issue THR instead of Hot cooked meal to the beneficiaries for above said days, except public holidays i.e. 28.09.2025 & 02.01.2025 and AWCs will be reopen and functioning normally from 06.10.2025.

Hence, the DWOs and CDPOs are directed issue instructions to the Supervisors, AWTs and AWHs working under your jurisdiction duly ensuring No Feeding gaps arise and THR is given for the feeding days.

Sd/- Shruti Ojha, I.A.S,
Director

For Director

To
All the CDPOs in the State.
All the DWOs, WCD&SC Dept. with similar instructions.
Copy to RJDs, Hyderabad & Warangal to pursue the matter.
Copy to SNP, Poshan Abhiyaan & IT Sections of this office.
Copy submitted to the Secretary to Govt., Dept. for WCD&SC for information
Soft copy kept in mail.

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

ఈ నెల 27 నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు సెలవులు ప్రకటిస్తూ జీవో జారీ

# ఢిల్లీ హైకోర్టులో హీరో నాగార్జున పిటిషన్



**ఢిల్లీ/హైదర్ బాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

తన వ్యక్తిత్వ హక్కులను కాపాడాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన నాగార్జున పిటిషన్ ని విచారిస్తున్న జస్టిస్ తేజస్ కరియా ధర్మాసనం..

# శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్. అందుబాటులోకి కొత్త సౌకర్యాలు

**శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్.. అందుబాటులోకి కొత్త సౌకర్యాలు**
**ఉపరాష్ట్రపతి, సీఎం చేతుల మీదుగా వేంకటాద్రి నిలయం ప్రారంభం**
**భక్తుల కోసం అత్యాధునిక వసతి సముదాయం**
**లడ్డూ నాణ్యతను పర్యవేక్షించేందుకు కొత్త యంత్రం**
**ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు**
**కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులు నారా లోకేశ్, ఆనం, అనగాని**

తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25 తిరుమల శ్రీవారి భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కలిసి పలు కీలక అభివృద్ధి పనులను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన 'వేంకటాద్రి నిలయం' యాత్రికుల వసతి సముదాయాన్ని (పీఏసీ–5) ఉపరాష్ట్రపతి, సీఎం లాంఛనంగా ప్రారంభించారు. దీంతో పాటు, శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యతను పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేసిన విజన్ బేస్డ్ స్టోరింగ్ మెషిన్‌కు కూడా శ్రీకారం చుట్టారు. అంతకుముందు, ప్రాంగణానికి చేరుకున్న ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రికి టీటీడీ అధికారులు మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసిన అనంతరం వారు భవనాన్ని కలియతిరిగి భక్తులకు కల్పిస్తున్న




సౌకర్యాలను పరిశీలించారు. వసతి గృహం బుకింగ్ కౌంటర్ పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం, తిరుమలలోని వైకుంఠం క్యూకాంప్లెక్స్–1లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను (ఐసీసీసీ) కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ ఆయన వెంట ఉన్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రులు ఆనం రాంనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ తదితరులు పాల్గొన్నారు. కాగా, బుధవారం రాత్రి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ పద్మావతి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా భేటీ అయిన విషయం తెలిసిందే.

# ప్రేమ వివాహం చేసుకున్న కూతురిని తల్లిదండ్రులు కిడ్నాప్ చేశారు.



**మల్కాజ్గిరి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

జోక్యం చేసుకున్న యువకుడి కుటుంబ సభ్యులపై యువతి బంధువులు దాడి చేసి, వారి కళ్లలో కారం పొడి విసిరారు. మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా కీసరలో నాలుగు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్న ప్రవీణ్ మరియు శ్వేత ఈరోజు, శ్వేత బంధువులు ప్రవీణ్ ఇంటిపై దాడి చేసి ఆమెను అపహరించారు. అడ్డుకోవడానికి ప్రయత్నించిన ప్రవీణ్ కుటుంబ సభ్యులపై శ్వేత బంధువులు కారం పొడి చల్లి దాడి చేశారు. ప్రవీణ్ తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సచివాలయం ముందు అంగన్వాడీ టీచర్ల ఆందోళన..




**హైదర్ బాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఎదుట అంగన్వాడీ టీచర్లు ఆందోళన చేపట్టారు. వారు రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరితే అరెస్టులు చేయడమేమిటని వారు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సులోనే సచివాలయానికి చేరుకుని, అదే రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం విశేషం. దీంతో పోలీసులు స్పందించి ఆందోళన చేస్తున్న అంగన్వాడీ టీచర్లను అదే ఉచిత బస్సుల్లో పోలీస్ స్టేషన్లకు తరలించారు. మరోవైపు, ప్రభుత్వం తీసుకున్న ప్రీ ప్రైమరీ స్కూల్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ కార్యకర్తలు చెన్నూర్ ఎమ్మెల్యే, మంత్రి వివేక్ వెంకటస్వామి నివాసాన్ని ముట్టడించారు.

# కొత్త మద్యం దుకాణాలకు రేపట్నుంచి దరఖాస్తులు



**హైదర్ బాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

తెలంగాణలో కొత్త మద్యం దుకాణాల (లిక్కర్ షాపులు) కేటాయింపు ప్రక్రియ మరియు షెడ్యూల్‌కు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది.

ఎక్సైజ్ శాఖ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, కొత్త మద్యం దుకాణాల కోసందరఖాస్తులను రేపటి నుండి స్వీకరించనున్నారు.ఈ కొత్త లైసెన్సులు రెండేళ్ల కాలానికి (డిసెంబర్ 1, 2025 నుండి నవంబర్ 30, 2027 వరకు) చెల్లుబాటు అవుతాయి.,


ముఖ్య వివరాలు : కొత్త మద్యం దుకాణం లైసెన్స్ కోసం దరఖాస్తు రుసుమును రూ. 3 లక్షలుగా నిర్ణయించారు. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం గతంలో శిక్ష పడిన వ్యక్తులు ఎవరైనా ఈ మద్యం దుకాణాలను పొందేందుకు అనర్హులుగా ప్రకటించారు. ఈ కేటాయింపుల ద్వారా తెలంగాణ ప్రభుత్వం మద్యం దుకాణాల నిర్వహణలో పారదర్శకత, నిబంధనలను కఠినంగా అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# ఎన్కౌంటర్‌లో మృతి చెందిన కామ్రేడ్ కోస మృతదేహం స్వగ్రామానికి

హైదర్ బాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25 తంగళ్ళపల్లి మండలం గోపాలరావుపల్లి గ్రామానికి చెందిన మావోయిస్టు పార్టీ కేంద్రకమిటీ సభ్యుడు కడారి సత్యనారాయణ రెడ్డి అలియాస్ కోస.. చత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి.. గ్రామస్థులు, బంధువులు, మిత్రులు, ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలి వచ్చి నివాళులర్పణ.. 20 ఏళ్ల వయసులోనే అజ్ఞాతవాసంలోకి వెళ్లిన కోస.. చివరి చూపుకోసం ఊరంతా తరలివచ్చిన గ్రామ ప్రజలు..అంత్యక్రియల సందర్భంగా ఉద్యమకారుల నినాదం"ఏక్ బార్ అతా ఏక్ బార్ జాత కైకు డార్త..!"



# శ్రీవారిని దర్శించుకున్న ఉపరాష్ట్రపతి, సీఎం



**తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

తిరుమల శ్రీవారిని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు దర్శించుకున్నారు. మహాద్వారం వద్ద టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ఏకే సింఘాల్ ఆలయ మర్యాదలతో ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం పలికారు. వీరికి అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు.

# సైబర్ నేరాల ఛేదనకు చర్యలు : డిఐజి

కంటోన్మెంట్ : సైబర్ నేరాలను ఛేదించేందుకు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టీ ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా విజయనగరం రూరల్ సర్కిల్ కార్యాలయం, మహిళా పోలీసు స్టేషను, ట్రాఫిక్ పోలీసు స్టేషను సందర్శించి, ఆయా పోలీసు స్టేషన్లు, సర్కిల్ ఆఫీసులకు సంబంధించిన రికార్డులు, సిడి ఫైల్స్‌ను తనిఖీ చేశారు. రూరల్ సర్కిల్ ఆఫీసు పరిధిలోని విజయనగరం రూరల్, గంట్యాడ పోలీసు స్టేషన్లులో పరిష్కారం కాకుండా ఉన్న సైబరు కేసులు, గంజాయి కేసులను త్వరితగతిన చేధించి, నిందితులను అరెస్టు చేయాలని ఆదేశించారు. మహిళల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. బాలికలపై జరుగుతున్న లైంగిక అఘాయిత్యాల్లో నిందితులు శిక్షింపబడే విధంగా, త్వరితగతిన ప్రాసిక్యూషను పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎంవి నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు ఈ–చలానాలు విధించాలన్నారు.

# గ్రూప్ -1 టాపర్ గా లక్ష్మీదీపిక .. ఫైనల్ లిస్ట్ రిలీజ్ చేసినటి జి పి ఎస్ సి

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25గ్రూప్ 1 ఫైనల్ లిస్టు రిలీజ్ అయింది. మొత్తం 563 పోస్టులకు గాను 562 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేశారు. గ్రూప్ 1 టాపర్‌గా లక్ష్మీదీపిక నిలిచారు. బి బుధవారం అర్ధరాత్రి ఫైనల్ లిస్టును తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) చైర్మన్ బుర్రా వెంకటేశం విడుదల చేశారు. లిస్టును టీజీపీఎస్సీ అధికారిక వెబ్ సైట్ లో పెట్టారు. గతేడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరిగాయి. 21 వేల మందికి పైగా పరీక్షలకు అటెండ్ అయ్యారు. జనరల్ ర్యాంకింగ్ లిస్టు (జీఆర్ఎల్)ను మార్చిలో రిలీజ్ చేశారు. ఇప్పటికే నాలుగు విడతలుగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేశారు. అయితే గ్రూప్ 1 రిక్రూట్‌మెంట్‌ను నిలిపివేస్తూ ఇటీవల హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చింది. ఈ క్రమంలో టీజీపీఎస్సీ అప్పీల్ చేసింది. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన హైకోర్టు




డివిజన్ బెంచ్.. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించింది. హైకోర్టు ఆదేశాలు అనుకూలంగా రావడంతో టీజీపీఎస్సీ కమిటీ అత్యవసరంగా సమావేశమైంది. గ్రూప్ 1 నియామకాలపైనే గ్రూప్ 2, గ్రూప్ 3 రిక్రూట్మెంట్ ఆధారపడి ఉండటంతో వెంటనే ఫైనల్ లిస్టు రిలీజ్ చేయాలని నిర్ణయించింది. దీనికి అనుగుణంగా బుధవారం అర్ధరాత్రి 562 మంది సెలక్షన్ లిస్టును విడుదల చేశారు. మల్టీజోన్ల వారీగా ఏ పోస్టుకు ఎవరు ఎంపికయ్యారనే వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టారు. టాప్ టెన్ ర్యాంకర్ల పేర్లనూ కమిషన్ వెల్లడించింది. వీరంతా డిప్యూటీ కలెక్టర్లుగా ఎంపికైనట్టు ప్రకటించింది. అయితే, హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల నేపథ్యంలో ఈ రిజల్ట్స్ ఫైనల్ జడ్జిమెంట్‌కు లోబడి ఉంటాయని కమిషన్ పేర్కొంది. తప్పుడు సమాచారంతో ఎంపికైన వాళ్లను ఏదశలోనైనా తొలగిస్తామని తెలిపింది.

## ఆన్లైన్ ఫోన్ ఛార్జర్లు కొనుగోలు చేసిన ఉగ్రవాదులు



**డిల్లీ/హైదర్ బాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

పహల్గాం దాడిలో ఉగ్రవాదులు ఆన్లైన్ ప్లాట్ఫామ్ ద్వారా పరికరాలు కొనుగోలు చేసినట్లు దర్యాప్తులో బయటపడింది. ఓవర్ గ్రౌండ్ వర్కర్ ముసాయిబ్ అహ్మద్ చోపాన్ను అదుపులోకి తీసుకున్న అధికారులు కీలక సమాచారం సేకరించారు. ఆయన కొనుగోలు చేసిన మొబైల్ ఛార్జర్లు యూసఫ్ కటారి ద్వారా డాచిగావ్ అడవుల్లో దాగి ఉన్న ఉగ్రవాదులకు చేరినట్లు విచారణలో తేలింది. దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది.

## హైకోర్టులో ఐఏఎస్ స్మితా సబర్వాల్‌కు ఊరట




**హైదర్ బాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

జస్టిస్ ఘోష్ నివేదిక పై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన ఐఏఎస్ స్మితా సబర్వాల్ కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా స్మితాపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశం


## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీనే టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్




**హైదర్ బాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

పీసీసీ అధ్యక్షుడిగా ఏడాది కాలంలో ఎంతో పని చేశాను గాంధీ భవన్ లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం బాగా జరుగుతోంది ఎవరికి టికెట్ ఇవ్వాలి అనేదానిపై సర్వేలు చేయిస్తున్నాం అందులో ఎవరికి అనుకూలంగా ఉంటే వారికే టికెట్ మీడియాతో చిట్ చాట్ లో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్.

## మద్యం టెండర్లకు విడుదలైన నోటిఫికేషన్.



ANNEXURE - I

Schedule for Drawl of Lots for Retail Liquor A4 Shops for License period 2025-27

| Sl. No. | Activity | Date |
|---|---|---|
| 1 | 2 | 3 |
| 1 | District Collectors to draw lots for identification of shops allotted to Gouds, SCs and STs. | 25.09.2025 |
| 2 | Issuance of notification | 26.09.2025 |
| 3 | Start of receipt of application | 26.09.2025 |
| 4 | Close of receipt of application | 18.10.2025 |
| 5 | Drawl of lots for selecting licensee | 23.10.2025 |
| 6 | Payment of 1st instalment of Retail Shop Excise Tax (RSET) | 23.10.2025 & 24.10.2025 |
| 7 | Shops opening | 01.12.2025 |

Sd/- C. Hari Kiran, IAS
Commissioner of Proh. & Excise

// ATTESTED//

Assistant Commissioner (Hqrs)

**హైద్రాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

తెలంగాణ రాష్ట్రంలో మద్యం టెండర్లకు ముందస్తుగానే నోటిఫికేషన్ విడుదలైంది. ఈనెల 26 నుండి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అక్టోబర్ 23న లక్కీ డ్రా నిర్వహించి షాపులను కేటాయిస్తారు...


## గ్రూప్-1 తుది ఫలితాలు విడుదల




**హైదర్ బాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

తెలంగాణ గ్రూప్-1 ఫలితాలను టీజీపీఎస్సీ బుధవారం అర్ధరాత్రి తర్వాత విడుదల చేసింది. గ్రూప్-1 నియామకాలు కొనసాగించవచ్చనే హైకోర్టు ఆదేశాలతో ఫలితాలు విడుదల చేశారు.బి ఎంపికైన అభ్యర్థుల వివరాలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు ఓ ప్రకటనలో తెలిపింది. మొత్తం 563 పోస్టులకు గాను 562 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. కాగా, గ్రూప్-1 ఫలితాల్లో లక్ష్మీదీపిక తొలి ర్యాంకు సాధించింది.

## బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన కోనేరు కోనప్ప



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

బీఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

## డీలక్స్ సూపర్ లగ్జరీ బస్సులు ప్రయాణం చేసే ప్రయాణికులకు నగదు బహుమతి అందించబడుతుంది షాద్ నగర్ డిపో మేనేజర్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

తేదీ 27 /9 /2025 నుండి తేదీ 06/10/2025 వరకు డీలక్స్ మరియు సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణం చేసే ప్రయాణికులకు నగదు బహుమతి అందజేయబడుతుంది మొదటి బహుమతి 20వేల రూపాయలు, రెండవ బహుమతి 15 వేల రూపాయలు, మూడవ బహుమతి 10 వేల రూపాయలు ఇవ్వబడును ఈ బహుమతి అమౌంటు మీరు పొందాలంటే మీరు ప్రయాణించే బస్సులో తీసుకున్న టికెట్ బస్సులో ఏర్పాటు చేసిన డబ్బాలో వేయగలరు తేదీ10/10/2025 రోజున డ్రా నిర్వహించబడును ఇట్టి లక్కీ డ్రా లో గెలుపొందిన ముగ్గురికి నగదు బహుమతి అందజేయబడును మీరు చేయాల్సింది మీ టికెట్ వెనకాల మీ పేరు ఫోన్ నెంబరు మీ ఊరి వివరాలు రాయగలరు అలాగే తేదీ 27/09/2025 నుండి తేదీ 06/10/2025 వరకు ప్రయాణికులకు అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడపబడును.

## రేవంత్ రెడ్డి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడం వల్లే

### ఓటుకు నోటు ముద్దాయి సంచలన వ్యాఖ్యలు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

ఓటుకు నోటు కేసులో ఏ4 ముద్దాయి జెరూసలేం మత్తయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను సరెండర్ అయితే అప్పటికే అరెస్టు అయిన రేవంత్ రెడ్డి (ఇప్పుడు తెలంగాణ సీఎం) ఏసీబీ ఆఫీసులో ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడం వల్లే తాను లొంగిపోలేదని మత్తయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం హైదరాబాదులో విలేకరులతో మాట్లాడారు. తాను సరెండర్ అయితే రేవంత్ రెడ్డిని తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారని, అప్పుడు తన రాజకీయ జీవితం సమాప్తం అవుతుందని రేవంత్ రెడ్డి చెప్పినట్లు ఆయన భార్య గీతారెడ్డి తనకు ఫోన్ చేసి చెప్పారన్నారు. రేవంత్ రెడ్డి ఆత్మహత్య చేసుకుంటానని చెప్పడంతో... ఆయన ప్రాణం తీయడం ఇష్టం లేక అప్పట్లో తాను సరెండర్ అవ్వలేదని మత్తయ్య పేర్కొన్నారు.

## భారీ వర్షం వలనా ఒడ్డున చిక్కిన వారిని హై రిస్క్ తీసుకోని వెంటనే రక్షించిన కన్నాయిగూడెం బృందం







ములుగు కన్నాయిగూడెం నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25 మంత్రి సీతక్క ఒక్క పిలుపుతో ములుగు జిల్లా కలెక్టర్ స్పందించి భారీ వర్షం కారణంగా ఒడ్డున ఇరుక్కుపోయినా ఎనిమిది మంది కన్నాయిగూడెం మండలానికి చెందిన వారిని హై రిస్క్ ఎన్ డి ఆర్ ఏ బృందం బోటు ద్వారా సురక్షిత ప్రాంతానికి తరలించిన కన్నాయిగూడెం స్థానిక సిఐ శ్రీనివాస్, మండల తహసీల్దార్ ఎస్.కె సర్వర్, స్థానిక ఎస్ ఐ ఇనిగాల వెంకటేష్.

కన్నాయిగూడెం మండల ఇన్చార్జి. రాంబాబు మండలంలోని గత మూడు రోజుల నుండి భారీగా కురుస్తున్న వర్షాల వలన గురువారం.రోజు కన్నాయిగూడెం మండలనికి చెందిన (చిట్యాల )మల్కాపల్లి, గ్రామానికి చెందిన ఆరుగురు, బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు మొత్తం ఎనిమిది మంది సర్వాయి అడవి ప్రాంతానికి వెళ్లగా అనుకోకుండా భారీ వర్షం కురిసినందువలన భారీగా వరదలు రావడంతో తమ ఊరులోకి రాని పరిస్థితిలో వెంటనే వారి ఫోన్ కాల్ ద్వారా స్థానిక దగ్గరి ఊరు బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన వ్యక్తులకు సమాచారం ఇవ్వగ వెంటనే మంత్రి. సీతక్క కి విషయం తెలపగ సీతక్క అత్యవసరంగ స్పందించి ములుగు జిల్లా కలెక్టర్ కి సమాచారం ఇవ్వడంతో వెంటనే హై రిస్క్ టీం ఎన్ డి ఆర్ ఏ. టీం బోటుతో కలిసి స్థానిక సి ఐ.శ్రీనివాస్ ఏటూరునాగారం నుండి బోటును తీసుకోని కన్నాయిగూడెం మండలనికి చేరి మండల తహసీల్దార్ ఎస్.కె. సర్వర్ మరియు స్థానిక సి ఐ వెంకటేష్, మండల కాంగ్రేస్ ఇంచార్జి జాడి రాంబాబు తో కలిసి హై రిస్క్ టీంని ప్రమాదంలో అవతల ఒడ్డున ఇరుక్కున వారి దగ్గరకు పంపిచ్చి బోటు ద్వారా ఎనిమిది మంది ని కాపాడి సురక్షిత ప్రాంతానికి తరలించడం జరిగింది


ఇందుకు గాను ప్రమాదం నుండి బయట పడ్డ వారు సోకంతో మాట్లాడుతూ మాకోసం ఇంత రిస్క్ తీసుకోని మమ్మల్ని రక్షించిన వారందరికీ చేతులెత్తి జోడించారు

అలాగే చాలా కష్టంగా ఎంతో రిస్క్ తీసుకొని మాకోసం మీలో ఒకరు అనికొని రక్షించిన సి ఐ. శ్రీనివాస్ కి మండల కాంగ్రేస్ ఇంచార్జి జాడి రాంబాబు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు

సి ఐ.శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి ఎడతెరువు లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఇంకో మూడు రోజుల పాటు అల్పాపిడనం ఉంది కావునా ములుగు జిల్లాలోని ఎవరు కూడా అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దు చిన్న పిల్లల పట్ల,కరెంట్ స్టాంబలా వద్ద తగిన జాగ్రత్తలు తీసుకొని ఎవరు కూడా అశ్రద్దగా ఉండవద్దు ఎవరైనా ఎటువంటి ప్రమాదంలో ఉన్న మాకు సమాచారం ఇవ్వగలరని కన్నాయిగూడెం మండల గ్రామల ప్రజలకు సూచించారు..

కార్యక్రమంలో భాగంగా కన్నాయిగూడెం మండల అధికారులు, గ్రామస్థులు, మండల కాంగ్రేస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కాత్యాయని దేవి అలంకృత అమ్మవారిని దర్శించుకునేందుకు తరలి వస్తున్న భక్తజనం అలంకారం విశిష్టత



**విజయవాడ, నివాస్ న్యూస్ సెప్టెంబర్ 25**

దేవీ మహాత్మ్యంలో దుర్గామాత తొమ్మిది రూపాలలో ఆరవది కాత్యాయనీ దేవి. పురాణాల ప్రకారం ఈ అవతారం మహర్షి కాత్యాయనుడు చేసిన దీర్ఘ తపస్సు ఫలితంగా ప్రత్యక్షమైంది. అశుభశక్తుల వినాశనం, సత్యధర్మాల స్థాపన కోసం శక్తి స్వరూపిణి కాత్యాయనీ అవతరించింది.

కాత్యాయనీ అవతారం – పురాణ విశేషాలు:

మహిషాసురుడు అనే రాక్షసుడు లోకాలను జయించి, దేవతలను తరిమికొట్టాడు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు అతని మీద యుద్ధం చేయలేకపోయారు. అప్పుడు వారి శక్తులన్నిటినీ సమన్వయించి కాంతిరూపిణిగా కాత్యాయనీని సృష్టించారు. మహర్షి కాత్యాయనుని ఆశ్రమంలోనే ఆమె అవతరించిందని చెప్పబడుతుంది. అందువల్ల ఈ అవతారం "కాత్యాయనీ" అనే పేరుతో ప్రఖ్యాతి పొందింది.

పురాణ గాథల ప్రకారం కాత్యాయనీ దేవి సింహవాహనంపై ఆరూఢమై, చతుర్భుజాలతో, ఒక చేతిలో ఖడ్గం, మరొక చేతిలో త్రిశూలం,

మూడో చేతిలో కమలం, నాలుగో చేతితో అభయముద్రలో భక్తులకు రక్షణ వాగ్దానం చేస్తుంది. ఆమె దివ్య కాంతి రాక్షససేనలను సమూలంగా నాశనం చేసి, మహిషాసురుని సంహరించింది.

ఆరాధనలో విశిష్టత:

శారదా నవరాత్రుల్లో ఆరవ రోజున కాత్యాయనీ అమ్మవారిని పూజించడం ముఖ్యంగా సూచించబడింది. పురాణ వచనాల ప్రకారం ఆమెను ఆరాధించే వారు

అడ్డంకుల తొలగింపును,
వివాహయోగ ప్రాప్తిని,
శారీరక–మానసిక ఆరోగ్యాన్ని,
ఆధ్యాత్మిక శక్తిని పొందుతారని నమ్మకం.

ప్రత్యేకించి వివాహయోగం ఆలస్యమవుతున్న యువతులు కాత్యాయనీ వ్రతాన్ని ఆచరించితే త్వరితగతిన శుభముహూర్తం లభిస్తుందని స్కాంద పురాణం, మార్కండేయ పురాణం గాథలు సూచిస్తున్నాయి.

ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో ప్రతి సంవత్సరం నవరాత్రుల నాల్గవ రోజు కాత్యాయనీ ఆలంకారం ఘనంగా జరుగుతుంది. తెల్లని పట్టు వస్త్రాలలో, సింహవాహనంపై దివ్యరూపంలో అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు తరలివస్తారు. దేవాలయ పరిసరాలు జై కాత్యాయనీ మాతా నినాదాలతో మారుమ్రోగుతాయి.

పండితుల అభిప్రాయం ప్రకారం.

"కాత్యాయనీ దేవి శక్తి అవతారం మాత్రమే కాదు, స్త్రీ శౌర్యానికి ప్రతీక. భక్తిలో అచంచల విశ్వాసం ఉంచిన వారికి ఆమె సర్వ రక్షణ ప్రసాదిస్తుంది" అని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.

ఇక నేటి సమాజంలో స్త్రీ శక్తి ప్రాముఖ్యం పెరుగుతున్న సందర్భంలో కాత్యాయనీ అవతారం ఆరాధన మరింత విశిష్టత సంతరించుకుంటోందని పండితులు విశదీకరిస్తున్నారు.

## వెంటాడుతున్న యూరియా కొరత

చీపురుపల్లి : ఖరీఫ్ సీజన్ ఈ నెలాఖరుతో ముగుస్తున్నప్పటికీ యూరియా కొరత రైతులను వెంటాడుతూనే ఉంది. వేసిన వరి పంట పొట్ట దశకు చేరింది. అయినప్పటికీ రైతులకు అవసరమైన యూరియా అందక పోవడంతో ఆందోళన చెందుతున్నారు. తమకు పలుక బడి ఉన్న చోటల్లా అప్పులు చేసి వరి పంటను వేసామని అయితే ఆ పంటకు అందించాల్సిన యూరియా తగినంత అందక పోవడంతో తాము నష్టపోతామేమోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడుతున్నాయి వాతావరణం వరి పంటకు అనుకూలంగా ఉన్నప్పటికీ యూరియా సకాలంలో వేయకపోతే నష్టపోతామే మోనని రైతుల చెబుతున్నారు. యూరియా కోసం ఈ నెల 16, 17, 18, 19 తేదీలలో రైతులకు స్లిప్పులు ఇచ్చినప్పటికీ వారం రోజుల అవుతన్నా వారిక యూరియా అందడం లేదంటూ రైతులు వాపోతున్నారు. మండలంలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరి పంటను 2,604 హెక్టార్లలో రైతులు వేశారు. మరో 1350 హెక్టార్లలో మొక్కజొన్న పంటను పండిస్తున్నారు.